# బీసీల ఐక్యతకు నాంది

- -నూతనంగా ఎన్నికైన బీసీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు సత్కారం..
- మణుగూరులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం...
- 42% బీసీ రిజర్వేషన్ కోసం సమర శంఖారావం.
- స్థానిక సంస్థల నుంచే బీసీల రాజ్యాధికారానికి పునాది.



**మణుగూరు, డిసెంబర్ 14 (డి డి 9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఐక్యతకు ప్రతీకగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన ప్రజాప్రతినిధులను పద్మశాలి భవనంలో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు పామర్తి ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ .బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే మా అంతిమ లక్ష్యం. చిన్న పదవుల నుంచే బీసీల రాజకీయ శక్తి వెలుగులోకి రావాలి. ఐక్యంగా పోరాడితేనే బీసీలకు రాష్ట్రంలో న్యాయం లభిస్తుంది. ఎన్నికైన ప్రతి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాలి" అని పిలుపునిచ్చారు జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు పామర్తి ప్రసాద్ మాట్లాడుతూ .. బీసీలను మోసం చేసే ప్రభుత్వాలను ప్రశ్నించాలి. బీసీలంతా ఒక్కటైతేనే రాజ్యాధికారం సాధ్యమవుతుంది. ఈ ఎన్నికల్లో గెలిచిన బీసీ ప్రజాప్రతినిధులే రాబోయే ఉద్యమానికి మార్గదర్శకులు" అని అన్నారు. సన్మానం పొందిన ప్రజాప్రతినిధుల సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ - మాధవరావు.. ఒకటవ వార్డు ఉపసర్పంచ్ - గాండ్ల సురేష్ వార్డు నెంబర్లు - ఎన్. అశోక్, మంగతాయారు వీరందరినీ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నూతన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ .. బీసీల హక్కుల కోసం అహర్నిశలు పోరాడుతాం. ఎమ్మెల్యే స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయి వరకు బీసీల గొంతును వినిపిస్తాం. 42 శాతం రిజర్వేషన్ సాధనలో ముందుండి నడుస్తాం అన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు బుర్ర సోమేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిసి అధ్యక్షులు పామర్తి ప్రసాద్, జి వెంకటేశ్వర్లు, చారి గారు, పెనుగొండ సాంబశివరావు, బీసీ మహిళా నాయకురాలు, బాసెట్టి కవిత, బింగి రమాదేవి శిరీష, నరసమ్మ, రోహిణి, యాకూబ్, జయమ్మ. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఏజెన్సీ లో ఆణిముత్యం

**కరకగూడెం, డిసెంబర్ 14 ( డి డి 9 వార్త )**



ST ట్రైబల్ వెల్ఫేర్ పిసా క్రీడలో నేషనల్ లెవల్లో సెలెక్ట్ అయిన కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన తోలేం బాలకృష్ణ. 14/12/2025 తేదీన జరిగిన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ల్లో కిన్నరసాని నందు ఏర్పాటు చేసిన క్యాంపులో అత్తుత్యమా ప్రతిభ కనబరిశీ నేషనల్ స్థాయి లో ప్రధమ స్థానం లో ఉండడం విశేషం. గతంలో జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు 3 సార్లు లీగ్ దశలో ఆడడం జరిగింది ప్రభుత్వ హాస్టల్ లో ఉంట్టు కబడ్డీ మీద మక్కువ తో తల్లి దండ్రుల ప్రొస్సాహం తో నేషనల్ ఇంటర్ నేషనల్ స్థాయి లో ఆడి మన రాష్ట్ర నికి మన మండలనికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్ష తో పలువరు కరకగూడెం మండల వాసులు ఆనందం వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా బాలకృష్ణ మాట్లాడుతూ నాకు సహాయ సహకారాలు అందిస్తే భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే దృఢ సంకల్పం తో ఉన్నానని. నాకు సహకారం అందిచిన ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ క్రీడాకారులకు కోఆర్డినేషన్ చేసినా క్యాంపునాకు ధన్యవాదములు తెలియ జేస్తూ భవిష్యత్తు లొ మంచి విజయలతో మీ ముందు ఉంటా నాని తెలియజేయ్యడం జరిగింది....

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన భద్రాచలం సర్పంచ్



- ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు వినతి

**భద్రాచలం, డిసెంబర్ 14 (డిడి9 వార్త)**

భద్రాచలం ప్రాంత ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించే ఉద్దేశంతో, భద్రాచలం మేజర్ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ గారు సోమవారం గౌరవ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి సర్పంచ్ ఈ భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా, భద్రాచలం ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు మరియు జిల్లా అదనపు సెషన్స్ కోర్ట్‌లను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కోర్టులు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలకు చెందిన బాధితులు, కేసుల విచారణ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం తప్పుతుందని మరియు న్యాయ ప్రక్రియ వేగవంతమవుతుందని సర్పంచ్ కృష్ణ వినతిపత్రంలో పేర్కొన్నారు. భద్రాచలం ప్రజల తరపున అందిన ఈ వినతిపత్రాన్ని గౌరవ న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ సానుకూలంగా స్వీకరించినట్లు సమాచారం. ఈ కోర్టుల ఏర్పాటుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ మరియు సర్పంచ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అర్ధ శతాబ్దం లో ఆత్మీయ సమ్మేళనం

**చర్ల, డిసెంబర్ 14 (డిడి 9 వార్త)**

చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 197677 మరియు 197778 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 49 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 50 మంది పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఆ రోజుల్లో పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను పంచుకుంటూ, గురువులను వారి సేవలను స్మరించుకొన్నారు. అనంతరం స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు, తోటి మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం మిత్రులందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆట పాటలతో అహ్లాదకర వాతావరణంలో గడిపి, బరువైన హృదయాలతో ఆత్మీయ వీడ్కోలు తీసుకొన్నారు. ఈ ఆత్మీయ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఈ కార్యక్రమానికి హాజరయినారు. ఈ కార్యక్రమాన్ని జవ్వాది వేంకటేశ్వర బాబు, మర్ల ప్రసాద్, చింతలపూడి నరసింహారావు, బండారు రామకృష్ణ, దొడ్డా ప్రభుదాస్, షేక్ అజీజ్ లు నిర్వహించినారు.




## ములకలపల్లి కౌంటింగ్ కేంద్రం తనిఖీ ఐటీడీఏ పీఓ రాహుల్



**పాల్వంచ డిసెంబర్ 14 ( డిడి9 వార్త)**

ములకలపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఈరోజు ఆకస్మికంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లు, భద్రతా చర్యలు, కౌంటింగ్ సిబ్బంది విధులను ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ, బ్యాలెట్ బాక్సుల తెరవడం మొదలుకుని, ఓట్ల లెక్కింపు, ఫలితాల నమోదు వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఎక్కడా ఉల్లంఘించకుండా, ఖచ్చితంగా అనుసరించాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ శాంతియుత వాతావరణంలో ముగిసేలా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## కాటాపురం అన్నివర్గాలప్రజల కు చేదోడు,వాదోడుగానిలుస్తా!

- నాకు సాకరించిన నాయకులు అక్కా,చెల్లెల్లకు యువతకు,,
- మంత్రిసీతక్కదృష్టికి సమస్యల ను తీసుకెల్లి కృసిచేస్తా,,
- కాంగ్రేసు యువనేత మహమ్మ ద్ ఖలీల్ హుస్సేన్,,



**తాడ్వాయి డిశంబర్ 14 డిడి9 వార్త**

మండలంలోని కాటాపురం అన్ని వర్గాల ప్రజలకు చేదొడు,వాదొడుగా నిలుస్తాను,కాంగ్రేసుపార్టి యువనేత మహమ్మద్ ఖలీల్ హుస్సేన్ తెలిపారు, స్తానికసంస్ఠల ఎన్నికల్లొ నాకుసాకరించిన ప్రజలకు అక్కా చెల్లెల్లకు, ఆడబిడ్డలకు, యువకులు పాదాభివందనాలు తెలిపారు,గ్రామంలొ నెలకొన్న సమస్యలను మంత్రిసీతక్క దృస్టికి తీసుకెల్లి అభివృద్దికి పరిస్కరిస్తాన్నారు, పేదల కోసం ప్రభుత్వం ఇచ్చినహమీలను పరుస్కరించుటకు సీతక్కసీయంతొ కసిచేస్తాన్నారు, అన్నివర్గాల ప్రజలు, పార్టినాయకులు, సీనియర్లు, అందరి సాయంతొ కృసిచేస్తాన్నారు,,

## ప్రచారంలో దూసుకుపోతున్నా.. కమలం



- కమలం గుర్తుకే ఆసక్తి చూపుతున్న యువత...

**డిడి9వార్త,కన్నాయిగూడెం:-**

గుర్రెవుల గ్రామంలో బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వాసం పెల్లి నందిని(రమేష్) ప్రచారంలో దూసుకపోతుంది.గుర్రెవుల గ్రామంలో యువత యువకులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి మరొన్ని కార్యక్రమాలు చెపట్టుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి ఒక్క అవకాశం కల్పించండి. గుర్రెవుల గ్రామంలో చేయబోయే ముఖ్యమైన పనులు అందరికీ అన్ని విధాలుగా స్వేచందంగా సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ అభ్యర్థిని ఆశీర్వదించండి.యువతకు ఉద్యోగ అవకాశాలు జాబ్ మేళాలు ఏర్పాటు కంప్యూటర్ ట్రైనింగ్, టెక్నికల్ కోర్సులకు ఉచిత గైడెన్స్కొడా సామగ్రి, ప్లేగ్రౌండ్ విస్తరణ,పెద్దల సంక్షేమం వృద్ధులకు నెల నెలా ఆరోగ్య పరీక్ష వృద్ధులకు గ్రామంలో అక్కడక్కడ విశ్రాంతి భవనాలను నిర్మించడం,పెన్షన్లకు పూర్తి సహకారం,సమస్యలు మీ సమస్యలేనా సమస్యలుగా భావించి తక్షణమే సమస్యను పరిష్కరిస్తాను,సామాజిక సేవ,గ్రామంలోని పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు విలువనిచ్చి అన్నివర్గాల పండగలకు, గ్రామ దేవతలకు పూర్తిత బాధ్యత వహిస్తా ,మీ ఆశీర్వాదం తో మీలో ఒకరిగా ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ యొక్క అభ్యర్థి వాసంపెల్లి నందిని కు మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి ఆశీర్వదించి గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి ముందుంటానని కోరుతున్నా.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే గ్రామ ప్రగతి చక్రం చూపిస్తాను.

# పల్లె పోరు సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం





- సీపీ ఆదేశాల మేరకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు
- రెండో విడత పల్లె పోరు ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు
- ప్రధాన గ్రామపంచాయతీల్లో క్రమశిక్షణతో పోలింగ్
- ఎన్నికల విధుల్లో పోలీసుల పనితీరుపై హర్షం, సహకరించిన పోలీస్, ఎన్నికల సిబ్బందికి ఏసీపీ కితాబు
- డిసెంబర్ 17 తుది ఎన్నికలకు పకడ్బందీ ప్రణాళికలు
- ఏసీపీ మడత రమేష్ పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 14 (డిడి9 వార్త):**

పెద్దపెల్లి జిల్లా రామగుండం, మంథని నియోజకవర్గాల పరిధిలోని గోదావరి ఖని పోలీస్ సబ్‌డివిజన్‌లో రెండో విడత పల్లె పోరు సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి అనూహ్య సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసి, స్నేహపూరిత వాతావరణంలో ఎన్నికలను సక్రమంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మంథని డివిజన్‌లోని నాగారం, గుంజపడుగు, ముత్యాలసుందిళ్ల, కమాన్‌పూర్, జూలపల్లి, గుండారం గ్రామాలతో పాటు రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధిలోని అంతర్గాం, బ్రాహ్మణపల్లి, మురుమూరు, గోలివాడ, అలాగే పాలకుర్తి మండలంలోని బసంత్‌నగర్, తక్కల్లపల్లి, కన్నాల, రాణాపురం, కుక్కలగూడూరు, వేమునూరు, మద్దిరాల వంటి ప్రధాన గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మొదటి విడత ఎన్నికల్లో ఈ నెల 11న ఫలితాలు విడుదలయ్యే వరకు ఉదయం నుంచి అర్ధరాత్రి వరకూ పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారని, గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలను కూడా అనుమతితో క్రమశిక్షణతో నిర్వహించారని ఏసీపీ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం (14) జరిగిన రెండో విడత ఎన్నికల్లోనూ ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. యువతతో పాటు చదువురాని మహిళలు సైతం గంటల తరబడి నిలబడి ఓటు వేసి ప్రజాస్వామ్యానికి బలమిచ్చారని కొనియాడారు. ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, గ్రామ యువత నాయకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ కితాబు ఇచ్చారు. ఈ నెల 17న జరగనున్న తుది పల్లె పోరు ఎన్నికలను కూడా ఇదే ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సీపీ ఆదేశాలు, డీసీపీ సూచనల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని ఏసీపీ మడత రమేష్ ధీమా వ్యక్తం చేశారు. అందరి సహకారంతో తుది పోరును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నాడు కుగ్రామం.. నేడు జిల్లాకు ఆదర్శం మీనాజీపేట

- అభివృద్ధికి పట్టం కడుతున్న గ్రామ ప్రజలు
- అభివృద్ధి ప్రధాతగా గంట్ల ఉమా దేవేందర్ రెడ్డి
- మరోసారి ఆయనే మా నేత – మీనాజీపేట ప్రజల స్పష్టమైన నిర్ణయం

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 14 (డిడి9 వార్త):**

మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామం ఒకప్పుడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా, కనీస మౌలిక వసతులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామంగా గుర్తింపు పొందింది. అయితే నేడు అదే గ్రామం జిల్లాకు ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి బాటలో దూసుకుపోతోంది. ఈ మార్పుకు ప్రధాన కారణం మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ మరియు ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి గంట్ల ఉమా దేవేందర్ రెడ్డి అని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా పేర్కొంటున్నారు. 1995లో సర్పంచ్‌గా ఎన్నికైన గంట్ల ఉమా దేవేందర్ రెడ్డి గ్రామాభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేశారు. ప్రజల సహకారంతో పాఠశాల కోసం భూమి సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. అంగన్వాడీ కేంద్రం, సబ్ సెంటర్ హాస్పిటల్, గ్రామపంచాయతీ భవనం నిర్మించి పేదలకు వైద్య, పరిపాలనా సేవలు చేరువ చేశారు. మంచినీటి అవసరాల కోసం వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. హనుమాన్ దేవాలయం, రంగనాథ స్వామి దేవాలయాల నిర్మాణంతో పాటు రైతుల అవసరాల దృష్ట్యా కొత్త చెరువులు తవ్వించారు. మిషన్ కాకతీయ కింద ఇప్పలకుంట చెరువు, గావిడి మాటు అభివృద్ధి చేశారు. ప్రతి వాడలో సీసీ రోడ్లు, గ్రామాల మధ్య డాంబర్ రోడ్లు నిర్మించి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచారు. రైతులకు పొలాల వరకు రోడ్లు, వ్యవసాయ బోర్లు ఏర్పాటు చేయించి సాగునీటి సౌకర్యం కల్పించారు. పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించారు. పోడు భూములకు కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పట్టాలు ఇప్పించారు. ఇటీవల ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే కోట్ల రూపాయల విలువైన రోడ్డు పనులు, దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం విశేషమని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విధంగా మీనాజీపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన గంట్ల ఉమా దేవేందర్ రెడ్డిని మరోసారి గెలిపించాలనే సంకల్పంతో గ్రామ ప్రజలు స్వయంగా ప్రచారం చేస్తూ వాడవాడా తిరుగుతున్నారు. అభివృద్ధికే తమ ఓటు అని స్పష్టంగా ప్రకటిస్తూ, వారినే ఎన్నుకోవాలని నినదిస్తున్నారు.





# పోటీ పరీక్షలకు ముందస్తు సన్నద్ధత

- **జేఈఈ, నీట్ మోడల్ టెస్ట్‌లు సద్వినియోగం చేసుకోవాలి**

**భద్రాచలం డిసెంబర్ 14 (డిడి9 వార్త)**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు నమూనా పరీక్షల్లో పాల్గొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కేవెల్‌యూ యూనివర్సిటీ రీజినల్ మేనేజర్ కే. వెంకటేశ్వరరావు, లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబులు సూచించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో కేవెల్‌యూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జేఈఈ మెయిన్స్, నీట్ మోడల్ పరీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నమూనా పరీక్షలలో పాల్గొనడం వలన విద్యార్థులకు పరీక్ష భయం తొలగి, అనుభవం పెరుగుతుందని తెలిపారు. మోడల్ పరీక్షలు రాయడం ద్వారా నిర్దిష్ట సమయంలో పరీక్ష పూర్తి చేయడం, ఒత్తిడిని జయించడం వంటి అంశాలలో విద్యార్థులు నైపుణ్యం సాధించవచ్చని అన్నారు. కేవెల్‌యూ విజయవాడ, హైదరాబాద్ యూనివర్సిటీల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మోడల్ పరీక్షలు ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గతంలో ఈ పరీక్షల్లో పాల్గొన్న పలువురు విద్యార్థులు మెయిన్స్, నీట్‌లలో అర్హత సాధించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. వచ్చే నెలలో జరగనున్న మెయిన్స్ పోటీ పరీక్షల కోసం తమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవెల్‌యూ మేనేజర్ గోపాల సాయి కృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పల్లెర్ల రణదీర్ కుటుంబానికి బి ఆర్ ఎస్ సాయం,,!!

- **దిడ్డిమొహన్ రావుసర్పంచు , ఉపసర్పంచు, బాబు ఆద్వర్యంలొ నిర్వహణ,,**
- **మాజి ఎం పి టి సి రాజమౌళి 50 కెజి బియ్యం,ఆర్థిక సాయం**

**తాడ్వాయి డిశంబర్ 14 డిడి9 వార్త**

మండలంలోని కాటాపురం జి పి పరిదిలోని ఐలాపురం గ్రామస్తుడు పల్లెర్ల రణధీర్ కొద్దిరోజుల కిందట అనారోగ్యంతొ మృతిచెందాడు మృతునికుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టి నాయకులు సందర్సించి పరమార్సించారు సర్పంచు దిడ్డిమొహన్ రావు, ఉపసర్పంచు పాలకుర్తిబాబు ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, మాజి ఎంపిటిసి ముంద్రాతి రాజమౌళి 50 కేజీల బియ్యం, 2 వేల ఆర్థికసాయం అందజేశారు, పేదకుటుంబాలను బి ఆర్ ఎస్ పార్టి ఆదుకుంటుందని తెలుపారు అధైర్యపడవద్దని సూచించారు, పేదకుటుంబాల్లొ ఎక్కడ సమస్యనెలకున్నా తెల్సుకుని చేయుత నిస్తామన్నారు ఈకార్యక్రమంలో కొండబత్తులలక్ష్మణ్ ,పల్లెర్లమహెంద్రాచారీ, కందకట్లసాంబయ్య, ముంద్రాతివాణిశ్రీ, తదితరులు



# ప్రజల యొక్క ఆశీర్వాదమే...

గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ తోలెం రమాదేవి స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, స్వచ్ఛత, తాగునీటి సరఫరా, విద్యుత్, రహదారుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో పారదర్శక పాలనను అమలు చేస్తూ, భట్టుపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని వెల్లడించారు..



- **కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలే గెలుపుకి కారణం .. తోలెం రమాదేవి**
- **కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ తోలెం రమాదేవి భారీ మెజారిటీతో గెలుపు.**
- **గ్రామ పంచాయతీ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం ..**


**పినపాక కరకగూడెం , డిసెంబర్ 14 (డి డి 9 వార్త) ఆర్సి...**

కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ తోలెం రమాదేవి గారిని గ్రామస్తులు భారీగా ఆదరించి 80 ఓట్ల మెజారిటీతో ఘన విజయం గెలుపొందారు.. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమం మరియు పారదర్శక పాలన కోసం రమాదేవి వారి నాయకత్వంపై ప్రజలు నమ్మకం ఉంచినట్లు ఈ ఫలితం స్పష్టంగా చూపిస్తోందని తెలిపారు. గ్రామాన్ని. ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే అన్ని రంగాల్లో... తన సంకల్పమని ..భట్టుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పానికి ప్రజలు ఇచ్చిన బలమైన మద్దతుగా ఈ విజయం నిలుస్తోందని వారు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ తోలెం రమాదేవి మాట్లాడుతూ.. భట్టుపల్లి గ్రామ ప్రజలకు గత ఐదు ఏండ్లుగా ఒడుదుకులు, అంతర్గత విభేదాలు మరియు సమన్వయ లోపాల కారణంగా గ్రామస్తులకు అభివృద్ధి పరంగా నష్టం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆ పరిస్థితుల వల్ల గ్రామంలో చేపట్టాల్సిన అనేక పనులు నిలిచిపోయని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇకపై అలాంటి నష్టం మళ్లీ జరగకుండా, గ్రామానికి ఎలాంటి హాని కలగకుండా పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకొని పనిచేస్తానని హామీ ఇచ్చారు. గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూసి, భట్టుపల్లిని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాలు, అనుశారం. మార్గదర్శకత్వం మేరకు తనపై నమ్మకంతో సర్పంచ్ బాధ్యతను అప్పగించిన పార్టీకి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గారి సూచనలను పాటిస్తూ గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పార్టీ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తన ప్రధాన కర్తవ్యమని, అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. పార్టీ, నాయకత్వం, కార్యకర్తల సహకారం ఎల్లప్పుడూ తనకు బలంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన.. సర్పంచ్ ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి మద్దతు తెలిపిన భట్టుపల్లి గ్రామస్తులకు, గ్రామ పెద్దలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల కృషి మరువలేనిదని, వారి త్యాగాల వల్లే ఈ స్థాయిలో ప్రజల ఆదరణ లభించిందని అన్నారు. అలాగే మహిళలు చూపిన ఐక్యత, యువత చూపిన ఉత్సాహం ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. హర్షులు, సానుభూతిపరులు, ప్రతి ఓటరు చేసిన సహకారం అమూల్యమని తెలిపారు. సర్పంచ్‌గా నన్ను గెలిపించి అమూల్యమైన బాధ్యతను అప్పగించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ నమ్మకం, ఆశీర్వాదం నా జీవితానికి గొప్ప గౌరవం. ఈ విజయం నాదొక్కరిది కాదు; ఇది గ్రామ ప్రజల ఐక్యత, విశ్వాసానికి ప్రతీక. మీరు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో నేను మీతోనే ఉంటాను. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా భావించి, పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తాను. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనతో పాటు ప్రతి వర్గానికి సమన్యాయం జరిగేలా పని చేస్తాను. గ్రామ అభివృద్ధిలో యువత, మహిళలు, రైతులు, వృద్ధులు అందరూ భాగస్వాములయ్యేలా ప్రోత్సహిస్తాను. మీ సూచనలు, సహకారం నాకు బలంగా నిలుస్తాయని. మీరు ఇచ్చిన ఈ బాధ్యతను నిజాయితీగా, అంకితభావంతో నిర్వహిస్తానని మాటిస్తున్నాను. మరోసారి గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు....

# కిలారు మనోహర్ కు సన్మానం

**చింతకాని,డిసెంబర్ 14,(డీడీ9 వార్త):**

మండల కేంద్రమైన చింతకాని గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన కిలారు మనోహర్ విజయోత్సవ సభలో పలువురు నాయకులు హాజరయ్యారు,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కిలారు మనోహర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ పథకాలను ప్రజలకూ అందిస్తూ అనునిత్యం వారికీ సేవా చేయాలనీ ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో చింతకాని దిశ రిపోర్టర్ వెన్నబోయిన సురేందర్,జై భీమ్ రిపోర్టర్ గుండ్ల రాంబాబు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు ఉన్నారు.



# భారీ మెజారిటీ తో గెలిపించి ఓటర్ల కు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్



**మణుగూరు.డిసెంబర్ 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డులో తమకు ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించిన ఓటర్లను, మరియు స్థానిక ప్రజలను కలిసి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ & ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో మంచి మెజారిటీతో గెలిపించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తూ..ప్రజలకు ఏ విధమైన అవసరమొచ్చినా అందుబాటులో ఉంటూ..వీలైనంత త్వరగా అధికారులతో కలిసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ,మండలంలో సమితిసింగారం పంచాయతీని ఆదర్శ పంచాయతీగా నిలిపేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ప్రజలకు త్రాగునీరు,అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మొదలగు అన్ని అవసరాలను మెరుగు పరచి స్వచ్ఛమైన,ఆదర్శవంతమైన గ్రామపరిపాలన అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన.మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల.సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఎమ్. చారి, బాగం రవి, బొజ్జా.త్రిమూర్తులు, ఎమ్ డి. యాకుబ్ అలీ, బుర్ర.సదానందం, మేకల. మల్లేష్ మరియు బి సి సంఘం నాయకులు రుద్ర నాగరాజు, గుండ్ల.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవి

- **అరెంద సర్పంచ్ జాడి కుమారస్వామి**

**మంథని, డిసెంబర్ 14 (డిడి 9 వార్త):**

యేసుక్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవని మంథని మండలం అరెంద సర్పంచ్ జాడి కుమారస్వామి అన్నారు. ఆదివారం సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో మంథని మండలం ఆరెంద గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంథని మండలం మల్లారం, శాస్త్రూలపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించారు. క్రీస్తు జన్మదినం ప్రాముఖ్యతను గురించి తెలియపరుస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దూడ మహేశ్, అజ్మీరా దయారాజ్, మంథని మార్క్, సంఘ పెద్దలు అంకరి కుమార్ ఎంకే జోసఫ్ మంథని ప్రసాద్, అందే రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకులతొ కిటకిటలాడిన మేడారం,,!!

- **సమ్మక్క-సారలమ్మలకు ముందస్తు మొక్కులు,,**
- **తాగునీరుకొరత, రోడ్డుపనులు ఆటంకంతొ అవస్థలు,,**
- **భక్తుల సమస్యలను పట్టించుకోని అధికారులు,,**
- **ఆదివారం ఇసుకవేస్తెరాలని భక్తులు,,**
- **దొంగల బొడదతొ భక్తుల్లొ భయాందోళన,,**

**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 14 డిడి9 వార్త**



మహజాతర సమీస్తుంది ఇంకా 40 రోజులె మిగిలింది మహజాతరలొ లక్షలాదిమంది వస్తున్నందున దేవతలదర్శనం కస్టంగా ఉంటుంది, అందువలన ఇప్పుడె, ముందుగా మేడారాన్ని సందర్శిస్తున్నారు తమమొక్కులు సమర్పించుకునెందుకు వెసులుబాటు ఉన్నందున ముందుగా వస్తు దేవతలకు మొక్కుబడులు సమర్పించుకున్నారు ఆదివారం సెలవుదినం అయినందున భక్తులు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కళాశాల విద్యార్తులు, వేలాదిగా తరలివచ్చారు, పొరుగునగల చత్తీష్ గడ్ ,జార్ఖండు, మహరాష్ట, మద్యప్రదేష్, రాష్టాలనుంచి వాహనాలలొ తరలివచ్చారు, మేడారంలొని రోడ్లన్ని వహనాలతొ నిండిపోయాయి, గద్దెలు, ఐటిడి ఏ క్యాంపు రోడ్ చిలకలగుట్ట రోడ్,జంపన్నవాగు, జాతర పరిసరాలలొ చెట్లకింద విడిదిచేసి వంటావార్పు చేశారు,,

**దొంగలబెడదతొ భయందోళ న,,!!**

భక్తులరద్దీ పెరిగింది ఇదే అదునుగా చేసుకుని దొంగలు హల్ చల్ చేస్తున్నారు,,గద్దెలప్రాంతం ఐటిడి ఏ ఏరియాలొ భక్తులరద్దీ ఉన్నది అలంటి ఏరియాలొ దొంగలుచోరీలకు పాల్పడుతున్నారు, మహిళల మెడలొ గొలుసులు, జెలుల్లొ పర్సులు, దొంగలించి దొరక్కుండా జనంలొ కలసిపోవడం భయందోళన చెందుతున్నారు ఎండొమెంట్ సిబ్బంది ఈవిషయాన్ని గమనించి దొంగలు ఉన్నారు జాగ్రత్త అనిమైకులొ అనౌన్స్ చేస్తున్నారు భక్తుల్లొ అభద్రతా భావం నెలకుంది, జాతర రాకముందె దొంగలబెడద పెరగడం ఆశ్చర్యం వేస్తుంది, ఇసుకపోస్తె రాలనివిధంగా భక్తులు రావడంతొ మేడారమంతా భక్తులతొ కిక్కిరిసిపోయింది,

**అసౌకర్యాలతొ భక్తులు అవస్థలు,,!!**

మేడారం మొక్కుబడులకు వచ్చిన భక్తులకు అసౌకర్యాలు కలుగడంతొ ఇబ్బందులు పడ్డారు, వేలాదిగ తరలివచ్చిన భక్తులకు తాగునీరుకొరత ఏర్పడింది దాహంతొ అలమటించారు, భక్తులకు అందుబాటులొ తాగునీరు లభించలేదు అధికారులు ఏర్పాటుచేయలేదు, ముఖ్యమైన ఏరియాలలొ తాగునీటిని ఏర్పాటుచేస్తె బాగుండేది, ఏమాత్రం పట్టింపులేనట్లుగా ఉన్నారు, అంతెకాకుండా రోడ్డుపనులుకూడ భక్తులవాహనాలకు ఆటంకం ఏర్పడుతున్నాయి, అధికారుల నిర్లక్షవ్యవహారం అద్దంపట్టినట్లుగా కనిపిస్తుంది

# మేడారం అడవుల్లొ ఎస్పి కేకన్ బైకుపై పర్యటన,,!!

- **కొండపర్తి-- గొనెపెల్లి అడవిలొ దారి పరశీలన,,,**
- **ఎడ్లబండ్లు,,చిన్న,చిన్న వాహబ నాల్లొ జాతరకు,,**
- **మేడారానికి ఎటు పది కిలొమి టర్లు దారులు పరశీలన,,**
- **ఆ టంకం లేకుండా అడవి పరశీలన,,**

**ఏటూరునాగారం క్రైం, డిశంబర్ 14 డిడి9 వార్త**



మేడారం పరుదిలోని అడవుల్లొ ఎస్పీ కేకన్ పర్యటించడం ప్రాదన్యత సంతరించుకుంది, జిల్లా ఎస్పి అడవిదారుల వెంబటి బైకుపై పర్యటించడం మామూలు విషయం కాదు, గోనెపెల్లి నుంచి మట్టిరోడ్డుపై బైకుడ్రైవింగ్ చేస్తూ ప్రయణం చేశారు, పస్రానుంచి తాడ్వాయి మద్యలోని కొండపర్తికి ఏర్పాటు చేసినదారికి చేరుకున్నారు ఈదారుల్లొ ఏమైన గుంతలు, కల్వర్టులను, పరశీలించడం ఏమైన మరమ్మత్తులు ఉన్నట్లయితె కలెక్టర్ దృష్టికి తేవడం రోడ్డును వాహనాలు ప్రయణించె విధంగా పనులు చేయించడం ఉంటాయి, ఎస్పీ బైకుపై ప్రయణిస్తుంటె వెంబటి డి ఎస్పి రవీందర్ ,పస్రా సి ఐ దయాకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు,

**ఎడ్లబండ్లలొ మేడారానికి,,!!**


ఖమ్మంజిల్లా గుండాల, ఇల్లెందు, దామెరతోగు,ములుగుజిల్లాలోని లింగాల, బందాలగ్రామాల ప్రజలు ఎడ్లబండ్లలొ మేడారానికి వెల్తారు, వేలాదిమంది ఈదారులు తక్కువ దూరం తొందరలొ వెల్లెందుకు ఆస్కారం ఉంటుంది,,అందుకనె ఈదారులను ఎస్పీ కేకన్ పరశీలించారు, తుపాకులగూడెం, గొదారిదాటిన ప్రయణికులు ఐలాపురం మీదుగా ఊరట్టం ద్వార మేడారం వస్తారు, అడవిదారులు సక్రమంగా ఉంటెనె భక్తులు చేరుకునెది. ఈ దారులను చూడకుంటె ఏదైనా ఆటంకం ఏర్పడితె ఇబ్బందులు తలెత్తుతాయి ఈదారులను జాతర సమయంలొ క్లీయర్ చేయాలంటె తలకుమించిన బారమైతది, ముందస్తుగా చర్యలు చేపడుతున్నారు,

# ఆదరించి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటూ..

- **ఎమ్మెల్యే పాయం ను మర్యాద పూర్వకంగా కలిసిన కూనవరం పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత..**

**మణుగూరు. డిసెంబర్ 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామ పంచాయతీ కి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శ్రీమతి ఏనిక శ్వేత కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్ధి గా పోటీచేసి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారిని మర్యాద పూర్వకంగా వారి గృహంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ..గ్రామపంచాయతీ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని,అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కూనవరం గ్రామపంచాయతీని ఉత్తమ పంచాయతీ గా తీర్చిదిద్దాలి అని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ గా గెలుపొందిన శ్రీమతి శ్వేత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.నామినేషన్ వేసిన దగ్గర నుండి నా వెన్నంటే ఉండి, నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అలాగే కార్మిక సంఘాలు అయినటువంటి ఏ ఐ టి యు సి, మరియు ఐ ఎన్ టి యు సి నాయకులకు,ముఖ్యంగా తనకు ఓటువేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరు, పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.




# సర్పంచ్ ఎన్నికల్లో డబ్బుల దండయాత్ర

- **లక్షల్లో ఖర్చులు..... వేలల్లో లెక్కలు....**

**మంథని డిసెంబర్ 14 (డిడి 9 వార్త);**





మంథని నియోజకవర్గంలో బరిలో 'ప్రజాస్వామ్యం' కాదు... 'పర్సు శక్తి'!

ఈనెల 11న నిర్వహించిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు మంథని నియోజకవర్గాన్ని కుదిపేశాయి. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో ప్రతి గ్రామం ఎన్నికల క్షేత్రంగా మారింది. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు పోటాపోటీగా బరిలోకి దిగడంతో గ్రామ రాజకీయాలు తీవ్రంగా వేడెక్కాయి. అయితే ఈ ఎన్నికల్లో ప్రజా సమస్యల కంటే డబ్బే ప్రధాన అస్త్రంగా మారిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

ప్రచారం ప్రారంభమైన క్షణం నుంచే మంథని నియోజకవర్గంలోని గ్రామాల్లో డబ్బుల ప్రవాహం కనిపించిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రచార వాహనాలు, అనుచరుల ర్యాలీలు, రోజూ భోజనాల ఏర్పాటు, పోలింగ్ రోజు ఓటర్ల రవాణా వరకు కోట్ల రూపాయల ఆట నడిచినట్టు గ్రామస్థులు బహిరంగంగానే చర్చించుకున్నారు. ముత్తారం మండలంలో కొన్ని గ్రామాల్లో రాత్రివేళల్లో డబ్బులు, మద్యం పంపిణీ జరిగిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపించగా, రామగిరి మండలంలో 'ఓటుకు ధర' అన్న మాటే ప్రచారంగా మారినట్టు సమాచారం కమాన్‌పూర్ మండలంలో అయితే ఒకే రోజు రెండు మూడు ప్రచార సభలు, వాహనాల బారులు చూసిన ప్రజలు "ఇన్ని ఖర్చులతో సర్పంచ్ పదవి ఎలా లాభం అవుతుంది?" అని బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. మంథని మండలంలోని కొన్నిగ్రామాల్లో అభ్యర్థుల మధ్య డబ్బుల పోటీ శిఖర స్థాయికి చేరి, కుటుంబాలు-వర్గాలు విడిపోయే స్థాయికి చేరిందన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఇంత భారీ ప్రచారం, ఇంత ఖర్చులు కనిపించినా ఎన్నికల అధికారులకు సమర్పించిన వ్యయ లెక్కల్లో మాత్రం 'అతి తక్కువ ఖర్చు' మాత్రమే చూపించారు. లక్షలు ఖర్చయిన ప్రచారాన్ని వేల రూపాయల లెక్కలకే పరిమితం చేయడంతో అధికారులు కూడా ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాస్తవ ఖర్చులకు, అధికారిక లెక్కలకు మధ్య పొంతన లేకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఖర్చులపై కఠిన పర్యవేక్షణ ఉండాల్సినప్పటికీ, ఈసారి ఆ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "అన్ని కళ్లముందే జరిగితే అధికారులు ఎందుకు స్పందించలేదు?" "పర్యవేక్షణ వ్యవస్థ ఎవరికి పనిచేసింది?" అన్న ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు నిజంగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచారా? లేక డబ్బు బలంతో పదవులు దక్కించుకున్నారా? అన్న అనుమానాలు గ్రామగ్రామాన వినిపిస్తున్నాయి. ఎన్నికల ఖర్చులపై సమగ్ర విచారణ జరిపి, తప్పుడు లెక్కలు చూపిన అభ్యర్థులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో గ్రామస్థాయి ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. మొత్తానికి మంథని నియోజకవర్గంలో జరిగిన ఈ సర్పంచ్ ఎన్నికలు ప్రజల తీర్పుకంటే డబ్బు ప్రభావమే ఎక్కువగా కనిపించిందన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. ఎన్నికల కమిషన్ ఈ వ్యవహారాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటుందో అన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## అయ్యప్ప స్వాములకు బిక్ష...

**మంథని డిసెంబర్ 14 (డిడి 9 వార్త);**

మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గృహంలో అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాముల కోసం సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేసి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు హాజరై భిక్ష స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వాతావరణం శరణఘోషలతో పరిసరాలు మార్మోగాయి. తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో ఐక్యత, భక్తి భావన పెంపొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి సానుకూల దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీస్సులు పొందారు.



# కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాభివృద్ధి





- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సుడిగాలి పర్యటన**
- **వెంకటాపురం మండలంలో సర్పంచ్, వార్డు అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం**

**వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 14 (డి డి 9 వార్త):**

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ నాయకులు సుడిగాలి పర్యటన చేసి, కాంగ్రెస్ సర్పంచ్ మరియు వార్డు అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ కుమార్ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఏదిర, సూరవీడు, అలుభాక, వెంకటాపురం వంటి కీలక గ్రామాలలో పర్యటించి, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున, ఈ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. "పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది," అని వారు ఉద్ఘాటించారు. గ్రామాల అభివృద్ధికి, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరడానికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం అత్యవసరమని కోరారు. ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థుల గుర్తులపై వేసి, వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...





- ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు
- సంక్షేమ పదకాలు అందాలంటే అధికార పార్టీకి ఓటు వెయ్యాలి
- -ఎం ఎల్ సి బాలసాని లక్ష్మీనారాయణ

వాజేడు,డిసెంబర్14,(డిడి9 వార్త)



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసి, అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం కొన సాగాలంటే సర్పంచ్ ల గెలుపు అత్యంత కీలకం అని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ములుగు జిల్లా వాజేడు మండలంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు,ఎంఎల్సి బాలసాని లక్ష్మీనారాయణ వాజేడు లో పర్యటించారు ఇందులో భాగంగా మొరుమూరు గ్రామంలో మల్లె దుర్గారావు ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ “కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువతకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాల గురించి ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలదే. ప్రతి గ్రామం, ప్రతి గడప కాంగ్రెస్ పాలనతో లబ్ధి పొందాలి” అని అన్నారు.

**సంక్షేమ పదకాలు అందాలంటే అధికార పార్టీకి ఓటు వెయ్యాలి**

**-ఎం ఎల్ సి బాలసాని లక్ష్మీనారాయణ**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం కాగితాల పై కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలి అని ఎం ఎల్ సి బాలసాని లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఇళ్లు, రేషన్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వానికే సాధ్యం అన్నారు గత ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన బియ్యం నాణ్యతపై విమర్శలు గుప్పించిన బాలసాని అప్పట్లో ప్రజలు తినలేక బియ్యం అమ్ము కునే పరిస్థితి ఉండేదని అన్నారు. “ఇప్పుడు సన్న బియ్యం వస్తోంది. ప్రజలు అమ్ముకోవడం కాదు... తింటున్నారు. ఇదే పాలనలో మార్పు అంటే” అని వ్యాఖ్యానించారు. ఇవాళ మహిళలు ఫ్రీ బస్‌లో ప్రయాణం చేస్తున్నారా లేదా? పేద కుటుంబాలకు ఇప్పటికే 90 ఇళ్లు ఇచ్చాం... ఇంకా మరో 100 ఇళ్లు ఇవ్వాల్సి ఉంది. ఇవన్నీ కొనసాగాలంటే కాంగ్రెస్ ని గెలిపించాలి అని కాంగ్రెస్ గెలిస్తేనే ఎమ్మెల్యే మీకు అండగా ఉంటాడు, అని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్న ఆయన, సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గె లిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద రావు మండల అధ్యక్షులు కాకర్లపూడి వి క్రాంత్,మాజీ జెడ్ పి టి సి తల్లడి పుష్పలత, మల్లె దుర్గా రావు,జగన్,దాట్ల వాసు, మడకం తిరుపతి, సాధనపల్లి సుధీర్,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గోదావరి నది ఒడ్డున ఇసుక దందా

- రాత్రివేళ అధికారుల కళ్లుగప్పి యథేచ్ఛగా ఎడ్ల బండ్లపై అక్రమ రవాణా
- ఒకవైపు ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత.. మరోవైపు గోదారిలో అడ్డగోలు తవ్వకాలు
- అధికారుల హెచ్చరికలు లెక్కచేయని అక్రమార్కులు
- తక్షణమే అడ్డుకోవాలని స్థానికుల డిమాండ్

భద్రాచలం, డిసెంబర్ 14 (డిడి9 వార్త)






భద్రాచలంలోని గోదావరి నది నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా, తమ ఆదేశాలను లెక్క చేయకుండా అక్రమార్కులు రాత్రివేళల్లో గోదావరి ఇసుకను ఎడ్ల బండ్లపై తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత కొద్ది రోజులుగా ఈ అక్రమ రవాణా తీవ్ర రూపం దాల్చినట్టు స్థానిక ప్రజలు చెబుతున్నారు. పగటిపూట అధికారులు అప్రమత్తంగా ఉండటంతో, ఇసుక మాఫియా రాత్రి చీకటిని ఆసరాగా చేసుకుని ఈ దందా నిర్వహిస్తోంది. ఎడ్ల బండ్ల ద్వారా పెద్ద మొత్తంలో ఇసుకను తరలిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. “ఇసుకను అక్రమంగా రవాణా చేయకూడదని అధికారులు ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ, వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమార్కులు వారి ఇష్టానుసారం ఈ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు,” అని స్థానిక వర్గాలు తెలిపాయి.

**-ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కష్టాలు**

ఇసుక అక్రమ రవాణా కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక దొరకక లబ్ధిదారులు సతమతమవుతున్నారు. మరోవైపు, గోదావరిలో ఇసుకను అడ్డగోలుగా తవ్వడం వల్ల నదీ పరివాహక ప్రాంతంలో పర్యావరణ సమస్యలు తలెత్తుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఇసుక అక్రమ రవాణాను నియంత్రించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చూడాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాధికారులను, రెవెన్యూ, పోలీస్ శాఖలను కోరుతున్నారు. లేనిపక్షంలో, నదీ సంపద పూర్తిగా దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.